క్లుప్తంగా

ఘనంగా రామాలయ ప్రతిష్ట



ప్రతిష్ఠించిన విగ్రహాలు

మెళియాపుట్టి: మండలంలోని చాపర గ్రామంలోని పెద్ద దేవాంగుల వీధిలో నూతనంగా నిర్మించిన రామాలయ ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు. అర్చకులు వనమాలి వె వెంకటరమణ మూర్తి శర్మ అధ్వర్యంలో హోమ చేపట్టారు. మూడురోజులపాటు ప్రతీరోజు ప్రత్యేక పూజలను నిర్వహించారు. చివరి రోజైన గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

రామకోటి స్థూపానికి భూమిపూజ



భూమి పూజలో పాల్గొన్న భక్తులు

సరుబుజ్జిలి: రొట్టవలస రామానందాశ్రమంలో రామకోటి స్థూప నిర్మాణం కోసం గురువారం ఆశ్రమం ఆవరణలో భక్తుడు అమ్మాజీ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. రామకోటి స్థూప నిర్మాణం చేయడం వల్ల లోకశాంతి జరుగుతుందని ఆశ్రమం వ్యవస్థాపకులు తొత్తడి వెంకటరమణస్వామి తెలిపారు. పూజా కార్యక్రమాలను వేదపండితులు మావుడూరి సుబ్రహ్మణ్యశర్మ నిర్వహించారు. ఈ భూమి పూజలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి కృషి



రొయ్యి పిల్లలను విడిచి పెడుతున్న నాయకులు, మత్స్యశాఖ సిబ్బంది

సారవకోట: మండలంలోని బుడితి లంగువాని చెరువులో గురువారం 60 వేల రొయ్యి పిల్లలను విడుదల చేశారు. మత్స్యశాఖ నుంచి బుడితి గ్రామంలో గిరిజన మత్స్యకారులకు మంజూరైన ఈ రొయ్యి పిల్లలను స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, మత్స్యశాఖ సిబ్బంది చెరువులో విచిపెట్టారు. జేసీఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, పార్టీ నాయకులు నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, జాడ కార్తీక్, ఫిషరీస్ అసిస్టెంట్ వెంకటేష్ ఉన్నారు.

వంట పాత్రల పంపిణీ



వంట పాత్రలు పంపిణీ చేస్తున్న నాయకులు

బూర్జ: మండలంలోని తోటవాడ ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ సూర ఆనందరావు ఆధ్వర్యంలో ఎండీఎం ఏజన్సీ వంట మహిళలకు గురువారం వంట పాత్రలు పంపిణీ చేశారు. మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, హెచ్ఎం రవి సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఔదార్యం..



ఆర్థికసాయం అందజేస్తున్న తోటి విద్యార్థులు

నరసన్నపేట: మండలంలోని సత్యవరం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కల్లేపల్లి యోగేశ్వరరావు మెదడు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. ఆపరేషన్ చేయాల్సి ఉందని, రూ. 5 లక్షలకు పైగా డబ్బులు అవసరమని వైద్యులు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాలు సేకరించిగా వచ్చిన రూ.20 వేలను గురువారం యోగేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందించారు. స్కూల్ హెచ్ఎం వకులాదేవి, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఉన్నారు.

20న తల్లిదండ్రుల సమావేశం

నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 20 వ తేదీన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించనున్నామని కళాశాల ప్రిన్సిపాల్ పి.లత తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరుకావాలన్నారు. కళాశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, విద్యా కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

అభివృద్ధే ప్రధాన అజెండా



సరుబుజ్జిలి: కొత్తకోటలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

సరుబుజ్జిలి: రాష్ట్ర అభివృద్ధే ప్రధాన అజెండాగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం స్పష్టంచేశారు. మండలంలోని సూర్యనారాయణపురం, కొత్తకోట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పథకాల పంపిణీలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. పథకాలు రానివారి వివరాలు వెంటనే సచివాలయాలకు అందిస్తే అర్హత ఉన్నవారికి మంజూరు చేస్తామని వెల్లడించారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతస్థాయిలో ప్రజాసంక్షేమం కోసం పాటుపడలేదని గుర్తుచేశారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్, మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, స్థానిక ఎంపీటీసీ సురవరపు సింహాచలం, వైస్ ఎంపీపీ లావేటి అనిల్‌కుమార్, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ ఎడ్ల ఈశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మూడడ్ల రమణ, దకరవలస సర్పంచ్ సురవరపు శిమ్మినాయుడు, పార్టీ జిల్లా కార్యదర్శి బాన్న రాము, పార్టీ నాయకులు సురవరపు శిమ్మినాయుడు, బద్రి రామారావు, ఇల్లాకుల సూర్యప్రకాశరరావు, గండివలస ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ధ్యేయం

మెళియాపుట్టి: అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. మండలంలోని కరజాడ గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గరువారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇచ్చిన హామీలన్నీ సీఎం జగన్ అమలు చేశారన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో పథకాల డబ్బులు జమ చేస్తున్నామన్నారు. ఆడపడుచుల పేరుతో ఇళ్ల స్థలాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గూడ ఎండయ్య, పార్టీ మండల నాయకుడు బైపోతు ఉదయ్‌కుమార్, పల్లి యోగి, కరజాడ సర్పంచ్ బమ్మిడి పున్నయ్య, ఎంపీటీసీ దాసరి రవికుమార్, బమ్మిడి ఖగేశ్వరరావు, పార్టీ నాయకులు అలికాన మాధవరావు, దువ్వాడ బాలరాజు, అధికారులు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: కరజాడలో సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

బస్సు యాత్ర విజయవంతం



మాట్లాడుతున్న ధర్మాన కృష్ణచైతన్య

నరసన్నపేట: సామాజిక సాధికార బస్సు యాత్ర నరసన్నపేటలో విజయవంతమైందని పోలాకి జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జోనల్ కన్వీనర్ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య కృతజ్ఞతలు తెలిపారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన నియోజకవర్గానికి చెందిన పార్టీ ప్రధాన నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, పార్టీ శ్రేణులు వచ్చారని, ఇది నరసన్నపేట ప్రతిష్టను పెంచిందన్నారు. అందరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. జగనన్న ప్రభుత్వంలో సామాజిక సాధికారతకు నరసన్నపేట నియోజవకర్గంలో లభించిన నామినేటెడ్ పదవు లేనని గుర్తుచేశారు. యాత్రకు నరసన్నపేట టౌన్‌లోని వ్యాపారులందరూ సహకరించారన్నారు.

టీడీపీ నాయకులు కళ్ల పరీక్షలు చేయించుకోవాలి..

నరసన్నపేటలో బుధవారం జరిగిన సామాజిక బస్సు యాత్రపై టీడీపీ నాయకులు, ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని కృష్ణచైతన్య అన్నారు. వేలాది మందితో నరసన్నపేటలో మెయిన్ రోడ్డు కిక్కిరిసి పోయిందన్నారు. టీడీపీ నాయకులు కళ్ల తనిఖీలు చేయించుకొని కళ్లద్దాలు పెట్టుకొంటే వాస్తవాలు కనిపిస్తాయని ఎద్దేవా చేశారు. ఇలాంటి చవకబారు మాటలు వాస్తవాలను దాచలేవన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళి, పార్టీ నాయకులు రామారావు, ముద్దాడ బైరాగినాయుడు పాల్గొన్నారు.

కార్పొరేషన్ చైర్‌పర్సన్లకు సత్కారం



కార్పొరేషన్ చైర్‌పర్సన్లను సత్కరిస్తున్న శిష్టకరణ సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: శిష్టకరణ సంఘం ఆధ్వర్యంలో గురువారం పలువురు రాష్ట్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్లను సత్కరించారు. నరసన్నపేట శిష్టకరణ సంఘం అధ్యక్షుడు, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. శిష్టకరణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కె.అనూష, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ మంతెన మాధవీవర్మ, నగరాల కార్పొరేషన్, యాత కార్పొరేషన్, పిల్లా సుజాత, పిల్లి సుజాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శిష్టకరణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలు

హిరమండలం/సారవకోట/కొత్తూరు/నరసన్నపేట/పాతపట్నం: గ్రంథాలయాలు విజ్ఞాన నిలయాలని గ్రంథాలయాధికారులు పేర్కొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం గ్రంథాలయాల్లో విద్యార్థులకు చిత్రలేఖనం, పాటల పోటీలు, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీతులు అయ్యంకి వెంకటరమణ, ఎస్ ఆర్ రంగనాథం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మార్కెట్ యార్డు ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను వైద్యుడు వేణుగోపాలరావు, విశ్రాంత ఎంపీడీఓ సలాన చిరంజీవి ప్రారంభించారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభ



పొందూరు: విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, పీడీ

పొందూరు: ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో మండలంలోని పిల్లలవలస గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-14 విభాగంలో గురుగుబెల్లి చైతన్య (8వ తరగతి), గురుగుబెల్లి సోమశేఖర్ (8వ తరగతి) తృతీయ స్థానంలో నిలిచారు. వీరిని హెచ్ఎం సుగ్గ కాసులబాబు, పీడీ గురుగుబెల్లి రాజశేఖర్, ఉపాధ్యాయులు అభినందించారు.



పాతపట్నం: పూజితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రత్నకుమారి, తదితరులు

సాఫ్ట్‌టెన్నిస్‌లో సత్తా..

పాతపట్నం: ఇటీవల పిఠాపురంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, అండర్-19 రాష్ట్ర స్థాయి పోటిల్లో పాతపట్నం మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ చదువుతున్న విద్యార్థిని మైలపల్లి పూజిత ప్రతిభ చూపిందని ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి తెలిపారు. పాతపట్నం మోడల్ ప్రభుత్వ పాఠశాలలో పూజితను ప్రిన్సిపాల్, అధ్యాపకులు గురువారం అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ప్రసాదరావు, పీడీ బి.లోకేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్పెట్ వితరణ

సారవకోట: మండలంలోని మాళువ సాయి మందిరానికి పాతపట్నానికి చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పారశెల్లి రామరాజు గురువారం కార్పెట్ అందజేశారు. స్వామివారి చిత్రపటం ఎదురుగా పర్చేందుకు కార్పెట్ వినియోగిస్తామని మందిరం కన్వీనర్ మురళి తెలిపారు. పాతపట్నం జోనల్ కన్వీనర్ రమణమూర్తి, సాయి భక్తులు పాల్గొన్నారు.

వాణిజ్య బ్యాంకులకు దీటుగా రుణాలు

కొత్తూరు: వాణిజ్య బ్యాంకులకు దీటుగా కోఆపరేటివ్ బ్యాంకు (డీసీసీబీ) కొత్తూరు బ్రాంచి ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నట్లు మేనేజర్ డి.ప్రశన్నలక్ష్మి తెలిపారు. కుంటిభద్ర గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై గురువారం సమావేశం నిర్వహించారు. సైబర్ నేరగాలు, ఆర్థిక మోసాలు రోజురోజుకూ పెరుగుతున్నాయన్నారు. డీసీసీబీ బ్రాంచ్ ద్వారా మార్ట్‌గేజ్, బంగారు ఆభరణాలు, గృహ నిర్మాణాలకు తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్‌లకు ఎక్కువ వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. బ్యాంకు నుంచి అందిస్తున్న పలు రకాల రుణాలను వివరించారు. బ్యాంక్ సూపర్ వైజర్ డి.కృష్ణంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ వెంకట్రామన్

కొత్తూరు: ఓటర్ బాబితా నమోదు ప్రక్రియలో అలసత్వం వహిస్తే సహించేది లేదని పాతపట్నం నియోజకవర్గ ఎన్నికల అధికారి, జెడ్పీ సీఈవో ఆర్.వెంకట్రామన్ బీఎల్‌ఓలకు హెచ్చరించారు. కొత్తూరు తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఓటరు జాబితా నమోదుపై బీఎల్‌ఓలతో సమీక్ష నిర్వహించారు. ఇంటి నెంబర్లలో తప్పులను వెంటనే సరిచేయాలన్నారు. అర్హులు దరఖాస్తు చేస్తే వెంటనే ఓటరుగా నమోదు చేయాలన్నారు. శాశ్వత వలసలు, మృతి చెందినవారు, డబుల్ పేర్లు ఉంటే నింబంధనల ప్రకారం ఓటరు జాబితా నుంచి తొలగించాలన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కొంత మంది సక్రమంగా నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాతలలో కొంత మంది ఓటు కోసం దరఖాస్తు చేసుకోవడంతో.. స్వయంగా సీఈఓ ఆ గ్రామం వెళ్లి దరఖాస్తులను పరిశీలించారు. ఓటర్ల సవరణకు సమయం తక్కువగా ఉన్నందున ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఓటర్ల సవరణ పారదర్శకంగా ఉండాలన్నారు. తహసీల్దార్ చక్రవర్తి, ఈఓపీఆర్డీ కృష్ణారావు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న తేజేశ్వరరావు, తదితరులు

పాతపట్నం: మండలంలోని పెద్దలోడిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు వి.త్రివేణి, పి.లావణ్య జాతీయ క్రీడలకు ఎంపికయ్యారు. వీరిని వ్యాపారవేత్త సిరిపురం తేజేశ్వరరావు గురువారం అభినందించారు. సాఫ్ట్ టెన్నిస్‌లో త్రివేణి, రగ్బీలో లావణ్య ఎంపికయ్యారు. జాతీయ క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, పైల భాస్కరరావు, సలాన లోకేశ్వరరావు, రాజారావు, శంకరరావు, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.




పొందూరు: రాపాకలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న పార్టీ నాయకులు



ఆమదాలవలస: వెంగళరావు కాలనీలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ బొడ్డేపల్లి రమేష్‌కుమార్

సీఎం జగన్‌తోనే భరోసా



మెళియాపుట్టి: పెద్దపద్మాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే అన్ని వర్గాల ప్రజలకు భరోసా కలిగిందని ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గురువారం పలు సచివాలయాల పరిధిలో నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించారు. గ్రామ సచివాలయాల పరిధిలో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



పొందూరు: కోటిపల్లిలో సంక్షేమ పథకాలు లబ్ధిని తెలియజేసే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్



సరుబుజ్జిలి: చిగురువలసలో అభివృద్ధి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



ఎల్‌.ఎన్‌.పేట: తురకపేటలో సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు



ఆమదాలవలసరూరల్: కొర్లకోటలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



కొత్తూరు: కర్లెమ్మలో అభివృద్ధి, సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



బూర్జ: తోటవాడలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న మండల నాయకులు

21న సామాజిక సాధికార బస్సు యాత్ర



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

- విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపు

పాతపట్నం: పాతపట్నంలో ఈ నెల 21న నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ నాయకులతో గురువారం యాత్ర సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో విడత యాత్రలో భాగంగా ఈ నెల 21న పాతపట్నంలో సామాజిక సాధికార యాత్ర ప్రారంభమవుతుందన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు సభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో మెళియాపుట్టి, కొత్తూరు జెడ్పీటీసీలు గూడ యండయ్య, కె.భాగ్యవతి, పాతపట్నం, కొత్తూరు, హిరమండలం, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామ్‌సుందరరావు, సీహెచ్ సూర్యనారాయణ, ఏవీ సురేష్, బాలరాజు, కృష్ణ, ఏఎంసీ చైర్మన్ అర్జునరావు, పార్టీ మండల అధ్యక్షులు ఎస్.ప్రదీప్, సూర్యం, యోగి, ఉదయ్ కుమార్, రామారావు, విష్ణుమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీలు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

హిరమండలం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషిచేయాలని ఎంపీపీ తూలుగు మేనక అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షతన గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు ఆయా శాఖల ప్రగతిని చదివి వినిపించారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పలువురు ప్రజాప్రతినిధులు కోరారు. మధ్యాహ్న భోజన పథకం బియ్యంలో నాణ్యత లోపించిందని తంప సర్పంచ్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జగనన్న కాలనీలో అనర్హులకు చోటు కల్పించారని జెడ్పీటీసీ ఆరోపించారు. జగనన్న కాలనీ ఇళ్ల స్థలాలకు పోజిషన్ పత్రాలు అందించాలని పలువురు సభ్యులు కోరారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ రమేష్ మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలకుగాను 19 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.104.65 లక్షలతో 30 పనులకు గ్రామ తీర్మానాలను ఆమోదించారన్నారు. మండల పరిషత్ 2023-24 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఆదాయం రూ.39,80,41,852, వ్యయం రూ.39,37,44,376, మిగులు రూ.42,97476, 2024-25 సంవత్సరం అంచనా బడ్జెట్‌లో ఆదాయం రూ.49,54,14,720, వ్యవయం రూ.49,12,65,862, మిగులు రూ.4148,858లకు సభ్యులు ఆమోదించి తీర్మానించారు. మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు తూలుగు తిరుపతిరావు, వైస్ ఎంపీపీ సవర వైకుంఠరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.